క్లుప్తంగా

నిధులు మంజూరు చేయాలి



ములుగు రూరల్: మండలంలోని మహ్మద్ గౌస్‌పల్లిలోని కబ్రిస్తాన్, ఈద్గాలకు ప్రహరీ నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని ముస్లిం పెద్దలు మహ్మద్ మైబు, అబ్దుల్ గఫూర్ లు అన్నారు. ఈ మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్కకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీతక్క ప్రహరీ నిర్మాణానికి, సీసీ రోడ్డు పనులకు కావలసిన నిధులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మహ్మద్ నాజర్, జలీల్, ఇబ్రహీం, అజారుద్దీన్ పాల్గొన్నారు.

పీరీల సందడి



ఏటూరునాగారం: మండల కేంద్రంలోని పీరీల మజీద్ ముజావర్ తాజ్ ఆధ్వర్యంలో పీరీల ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. అసాయిదూలా అంటూ ముస్లింలు పీరీలను చేతబూని గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. డప్పుచప్పుళ్లతో గ్రామాల్లోని పలువురు ఇళ్లకు వెళ్లి ఆశీర్వాదాన్ని అందజేశారు.

సన్మానం



గోవిందరావుపేట: పస్రా సీఐగా ఇటీవల బాధ్యతలు చేపటిన్న రవీందర్‌ను అంబేడ్కర్ పెయింటింగ్ యూనియన్ సంఘం మండల అధ్యక్షుడు గజ్జల రంజిత్ ఆధ్వర్యంలో సభ్యులు మర్యాద పూర్వకంగా సోమవారం కలిసికారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించారు. ఉపాధ్యక్షుడు గురుకు మహేష్, కోశాధికారి రాకేశ్, ముఖ్య సలహాదారులు రాకేష్ పాల్గొన్నారు.

స్కూల్ బ్యాగుల పంపిణీ

మంగపేట: మండలంలోని కమలాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలోని 150 మంది విద్యార్థులకు అదే పాఠశాలలో చదువుకుని అమెరికాలో ఉంటున్న చిన్ననాటి మిత్రుల గ్రూపు ఆధ్వర్యంలో రూ.60,000 విలువైన స్కూల్ బ్యాగులను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రూపు తరుపున కార్యక్రమానికి రామకృష్ణ హాజరై మాట్లడారు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ అనిత, పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్ ఉపాధ్యాయులు ప్రసాద్, సునీత, నాగలక్ష్మి, భూలక్ష్మి, వేణుమాధవ్, రెడ్డి రమేష్, నర్సింగరావు, రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

పరామర్శ

ములుగు రూరల్: మండలంలోని సర్వాపూర్ గ్రామానికి చెందిన నర్సక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. బాధిత కుటుంబాన్ని అదే గ్రామానికి చెందిన అంబేడ్కర్ గ్రూప్ సభ్యులు పరామర్శించి ఆర్థిక సాయం చేశారు.

ఆర్థికసాయం

కన్నాయిగూడెం : అనారోగ్యంతో బాధపడుతు హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిల్లో చికిత్స పొందుతున్న షేక్ హాషీనకు ఎస్సై వెంకటేష్ ఆర్థికసాయం అందజేశారు. మండల పరిధిలోని గూర్రేవులకు చెందిన షేక్ హాషీన అనారోగ్యం బారిన పడి చికిత్స పొందుతోంది. వైద్యులు ఆమెకు ఆపరేషన్ చేయాలని ఎక్కువ డబ్బులు ఖర్చు అవుతాయని చెప్పారు. దీంతో బాధితులు తమ ఆర్థిక పరిస్థితి బాగోలేదని స్థానిక వాట్సాప్ గ్రూపులో పోస్టు చేశారు. ముప్పనపల్లి సహాయ నిధి గ్రూపు సభ్యుల ద్వారా విషయం తెలుసుకున్న ఎస్సై వెంకటేష్ స్పందించి రూ.5,000లను సోమవారం బాధిత కుటుంబ సభ్యులకు అందించారు.

భూతగాదాలతో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

ములుగు రూరల్: భూ తగాదాల కారణంగా వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మండలంలోని దేవగిరిపట్నంలో సోమవారం చోటు చేసుకుంది. రెండవ ఎస్సై రామకృష్ణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దేవగిరిపట్నం గ్రామానికి చెందిన వాంకుడోత్ రాజమ్మకు చెందిన భూమి అదే గ్రామానికి చెందిన అంజిరెడ్డి పేరు న అన్నంపల్లి శివారులో 153 సర్వే నంబర్‌లో 0.36 గుంటలు ధరణిలో పట్టాదారు పాస్ పుస్త కం జారి అయింది. పట్టా చేయాలని పలుమా ర్లు అడిగిన పట్టించుకోకపోవడంతో పాటు కులపేరుతో దూషించాడని ఈ నెల 7న రాజమ్మ పు రుగుల మందుతాగి ఆత్మహత్యయత్నానికి పా ల్పడి ములుగు ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఈ క్రమంలో సానికొమ్ము అజిరెడ్డిపై కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయగా పోలీస్ స్టే షన్‌లో కేసు నమోదయింది. ఎస్సై రామకృష్ణ వి చారణ నిమిత్తం గ్రామానికి వెళ్లిన క్రమంలో అంజిరెడ్డి పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఎస్సై బాధితుడిని తన వాహనంలో ములుగు ఏరియా ఆస్పత్రికి తరలించగా అంజిరెడ్డి చికిత్స పొందుతున్నాడు.

అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించాలి

వెంకటాపురం(కె): మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించాలని సీడీపీఓ ముత్తమ్మ తెలిపారు. మండల పరిధిలోని బర్లగూడెం పంచాయతీలో సోమవారం అమ్మమాట-అంగన్‌వాడీబాట కార్యక్రమాన్ని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ ముత్తమ్మ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల్లోనే పిల్లలకు మెరుగైన విద్య అందిస్తారని అన్నారు. పిల్లలకు ఇంగ్లీష్ అక్షరాలు, కథలు, పాటలు నేర్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మౌనిక, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పుష్పవతి, రమాదేవి తదితరులు ఉన్నారు.



వెంకటాపురం(కె): అమ్మమాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమం నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

అంగన్‌వాడీ కేంద్రాలు పిల్లలకు పునాదులు

ఏటూరునాగారం: అంగన్‌వాడీ కేంద్రాలు పిల్లలకు భవిష్యత్‌కు పునాదులని అంగన్‌వాడీ టీచర్ ఇరస వడ్ల సరోజ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో అమ్మమాట-అంగన్‌వాడీబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సరోజ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రంలో 0 నుంచి 5 సంవ్సతాల పిల్లలు చేరేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమాదేవి, కృష్ణవేణి, భవాని, లలిత కుమారి తదితరులు ఉన్నారు.

వెంకటాపురం(ఎం): మండలంలోని నర్సింగాపూర్‌లో పిల్లలతో కలిసి అంగన్‌వాడీ కార్యకర్తలు అమ్మమాట-అంగన్‌వాడీ బాట ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వీఓఏ సంఘం అధ్యక్షురాలు పాలం లక్ష్మిప్రసన్న మాట్లాడుతూ.. 3 సంవత్సరాల నుంచి 5 సంవత్సరాలలోపు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని పిలుపునిచ్చారు. అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సర్వర్ అహ్మద్, అంగన్‌వాడీ కార్యకర్త ఎర్రబెల్లి సరోజన, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట: మండల పరిదిలోని చల్వాయి గ్రామ పంచాయతీలో అమ్మ మాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమం ఎంపీడీఓ జవహర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జవహర్ రెడ్డి మాట్లాడుతూ.. పిల్లలను అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. దీనికి ముందు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చుంచు భారతి, అంగన్‌వాడీ కార్యకర్తలు అరుందతీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



ఏటూరునాగారంలో..



వెంకటాపురం(ఎం)లో..



గోవిందరావుపేట: చల్వాయిలో..

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ములుగు: వరదల సమయంలో అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీజ సూచించారు. జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సీహెచ్ మహేందర్ జీతో కలిసి వరదలపై ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందం అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్రీజ మాట్లాడుతూ విపత్తులు సంభవించినప్పుడు ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు సూచించిన జాగ్రత్తలను తూచా తప్పకుండా పాటించాలని చెప్పారు. వరదల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలలో బోట్స్, లైఫ్ జాకెట్స్ సిద్ధం చేశామని అధికారులు అందుబాటులో ఉండాలని అన్నారు. ఆశ వర్కర్లకు వేస్ట్ మేనేజ్మెంట్‌పై అవగాహన కల్పించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందం ప్రతినిధి భూపేంద్ర కుమార్, మండల ప్రత్యేకాధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీజ

అధికారులపై చర్య తీసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న బలరాం

ములుగు రూరల్ : బదిలీల్లో అక్రమాలకు పాల్పడిన విద్యాశాఖ అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బలరాం అన్నారు. పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల బదిలీల్లో సీనియర్లను పట్టించుకోకుండా అవినీతికి పాల్పడుతూ జూనియర్లకు పదోన్నతులు కట్టబెట్టారని ఆరోపించారు. ఈ విషయంపై జిల్లా విద్యాశాఖ అధికారిని ప్రశ్నిస్తే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన వెబ్‌సైట్ ఆధారంగా ప్రమోషన్‌లు పొందారని పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని అన్నారు. విద్యాశాఖ అధికారులకు డబ్బులు ఎర చూపి ఉపాధ్యాయులు పట్టణ కేంద్రాల్లో పోస్టింగ్‌లు తీసుకుంటున్నారని తెలిపారు. ఉన్నతాధికారులు ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్‌లలో జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, రవీంద్రాచారి, కృష్ణాకర్, నాగరాజు, గాదం కుమార్, రాజ్‌కుమార్, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆదివాసీలకు పట్టాలు ఇప్పించాలి

ఏటూరునాగారం: మండలంలోని శంకరాజుపల్లికి చెందిన ఆదివాసీలు అల్లంవారి గణపురం అటవీ ప్రాంతంలో పోడు వ్యవసాయం చేసుకుంటూ నివాసం ఉంటున్నారని వారికి ఇళ్ల పట్టాలు ఇప్పించాలని తుడుండెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ కోరారు. సోమవారం అల్లంవారి గణపురంలో ఆయన మాట్లాడుతూ.. శంకరాజుపల్లికి చెందిన ఆదివాసీలు కొన్నేళ్ల క్రితం అల్లవారిగనపురం అటవీ ప్రాంతంలో పోడు వ్యవసాయం చేసుకుంటూ అక్కడే గుడిసెలు నిర్మించుకుని జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. వారిపై అటవీశాఖ అధికారులు దాడులు చేసి గుడిసెలను ధ్వంసం చేయడమే కాకుండా కేసులు కూడా నమోదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దాడులు చేయకుండా జిల్లాకు చెందిన మంత్రి సీతక్క చర్యలు తీసుకుని ఆదివాసీలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ ఉపాధ్యక్షుడు కబ్బాక శ్రావణ్‌కుమార్, రాష్ట్ర ప్రచారకార్యదర్శి చింత కృష్ణ, జిల్లా అధ్యక్షుడు వట్టం జనార్దన్, చంద మహేష్, జిల్లా ప్రధానకార్యదర్శి, ముద్దబోయిన రవి, గిరిజన అభ్యుదయ సంఘం అధ్యక్షుడు వట్టం సురేష్, జిల్లా కార్యదర్శి, వాసం శ్రావణ్‌కుమార్, గొంది కిరణ్, కాపుల సమ్మయ్య, సొలం సురేష్, తాటి నీలాద్రి, అనుము సంపత్, తల్లడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వట్టం ఉపేందర్

ఐటీడీఏలో అధికారుల ఇష్టారాజ్యం

ములుగు: ఏటూరునాగారం ఐటీడీఏలో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని గిరిజన సంక్షేమ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ జిల్లా కమిటీ సభ్యుడు సునావత్ మహేష్ నాయక్ ఆరోపించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా గిరిజన సంక్షేమ సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంఘం సమావేశానికి సునావత్ మహేష్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కొంతమంది అధికారులు ఐటీడీఏలో ఏళ్ల తరబడిగా విధులు నిర్వర్తిస్తూ సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోరిక అశోక్, మురళీ, పవన్, చంటి, దత్రు, రాందాస్, లాల్ సింగ్, రాహుల్ , శ్రీకాంత్ , పవన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మహేష్ నాయక్

గుడిసెవాసులకు పట్టాలు అందించాలి



ధర్నా చేస్తున్న గుడిసెవాసులు

ములుగు రూరల్: మండలంలోని ఇంచర్ల శివారులో దళిత గిరిజనులు గుడిసెలు వేసుకోని నివాసిస్తున్నారని వారికి ఇళ్ల పట్టాలను మంజూరు చేయాలని అంబేద్కర్ భవన నిర్మాణ సమితి జిల్లా చైర్మన్ నెమలి నర్సయ్య అన్నారు. ఈ మేరకు సోమవారం గుడిసెవాసులతో కలిసి కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద దళిత, గిరిజనులు 10 సంవత్సరాలుగా గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. వారికి ఇళ్ల పట్టాలు అందించడంతో పాటు ఇందిరమ్మ గృహ పథకంలో ఇళ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు నిరుపేదలకు ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకుడు రవీందర్, ఎంసీపీఐ నాయకుడు గుండబోయిన చంద్రయ్య, వావిలాల స్వామి, సుధాకర్, కుమార్, మహ్మద్ సర్వర్, రజిత, అంకుష్ తదితరులు పాల్గొన్నారు.

కోడి పందేల స్థావరంపై దాడి

వాజేడు: లక్ష్మీపురం, గెర్రగూడెం గ్రామాల శివారులోని ఊర చెరువు వద్ద కోడి పందేల స్థావరంపై వాజేడు ఎస్సై రుద్రారపు హరీశ్ ఆధ్వర్యంలో సోమవారం పోలీసులు దాడులు నిర్వహించారు. పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా కొంతమంది కోడి పందేలు ఆడుతూ పోలీసులను చూసి పారిపోయారు. పారి పోతున్న వారిని వెంబడించి పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ దాడిలో 14 మందిని అదుపులోకి తీసుకోగా.. వారి నుంచి 5 కోడి పుంజులు, 4 కోడి కత్తులు, రూ.28,900 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై హరీశ్ తెలిపారు.



అరెస్టు చూపుతున్న పోలీసులు

కళాశాల అభివృద్ధికి చేయూత

వెంకటాపురం(కె) : మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన జూనియర్ కళాశాల అభివృద్ధిపై అఖిల పక్ష నాయకులు, గ్రామస్తులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థులకు తక్షణ అవసరాలైన బెంచీల ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు రూ.20వేలు, సీపీఎం నాయకులు రూ.10వేలు, 1977–78 పాఠశాల పూర్వ విద్యార్థుల తరుపున చిట్టెం యాకయ్య రూ.20వేలు ఆర్థికసాయం అందించనున్నట్లు తెలిపారు. కాగా పాఠశాల అభివృద్ధికి కలెక్టర్ దివాకర ప్రత్యేక నిధుల నుంచి రూ.10లక్షలు ప్రకటించడంతో హర్షంవ్యక్తం చేశారు. కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, అకడమిక్ ఇన్‌చార్జ్ అమ్మిన శ్రీనివాస రాజు, సొసైటీ అధ్యక్షుడు చిడెం మోహనరావు, తోట మల్లికార్జునరావు, గ్యానం వాసు, కుమ్మరి శ్రీను, వేల్పూరి లక్ష్మీనారాయణ ఉన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

వెంకటాపురం(ఎం): ప్రజలు వ్యక్తిగత శుభ్రత పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వెంకటాపురం పీహెచ్‌సీ వైద్యాధికారి చీర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని చెంచు కాలనీ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలను పరీక్షించి అనారోగ్యంగా ఉన్న వారికి మందులను అందించారు. అనంతరం వంటశాలను పరిశీలించి మాట్లాడారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చని తెలిపారు. విద్యార్థులకు వేడివేడి ఆహారాన్ని అందించాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ భవ్య, సీహెచ్‌ఓ సదానందం, ఎఎన్‌ఎం స్వర్ణలత, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో సోమవారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎదిర వైద్యాధికారి భవ్యశ్రీ 56 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.



వెంకటాపురం(ఎం): విద్యార్థులను పరీక్షిస్తున్న డాక్టర్ శ్రీకాంత్

వ్యాధులపై అప్రమత్తత అవసరం

వాజేడు: సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని వాజేడు వైద్యాధికారి మహేందర్ అన్నారు. మండల పరిధిలోని ఏడ్జెర్లపల్లి, ముత్తారం, కొంగాల గ్రామాల్లో సోమవారం మలేరియా జ్వరాలపై ఇంటింటి సర్వే నిర్వహించి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 32 మందిని పరీక్షించి మందులను అందించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ.. దోమ తెరలను వాడాలని దోమలు కుట్టకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ సూర్యప్రకాశ్‌రావు, హెల్త్ సూపర్‌వైజర్లు కోటిరెడ్డి, వెంకట రమణ, శేఖర్, ఛాయాదేవి, కన్యాకుమారి, ఆశవర్కర్లు నాగలక్ష్మి, నాగమణి, వెంకటమ్మ ఉన్నారు.

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సుచరిత గ్రామస్తులకు వైద్య పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు. అనంతరం వారి వద్ద నుంచి రక్త నమూనాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది బాబు, హేమలత తదితరులు ఉన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

ఎస్ఎస్‌తాడ్వాయి: గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చని ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో ఎస్సై సీసీకెమెరాల ఏర్పాటు, గంజాయి, గుడుంబా నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. మండలంలోని 18 గ్రామ పంచాయతీల్లో సుమారుగా వంద సీసీ కెమెరాల ఏర్పాటు చేస్తామన్నారు. ఆగస్టు పది వరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు విరాళాల సేకరణతోపాటు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. గ్రామ పంచాయతీలకు వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి గ్రామంలో వ్యాపారుల నుంచి ఉద్యోగులు, యువత వరకు గ్రూప్‌లో ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేస్తున్నామని తెలిపారు. మండలాన్ని గుడుంబా, గంజాయి రహిత మండలంగా ప్రజల సహకారంతో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. గంజాయి మత్తుకు యువత అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు.

వరదలపై అవగాహన

గోవిందరావుపేట: వరదల సమయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పస్రా ఎస్సై కమలాకర్ తెలిపారు. మండల పరిధిలోని రాఘవపట్నం గ్రామంలో సోమవారం గ్రామస్తులకు వరదలపై అవగాహన కల్పించారు. గ్రామంలో వరద తాకిడి పెరిగితే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో సూచనలు చేశారు. ఏదైనా ప్రమాదం అనిపిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలన్నారు. వరద తాకిడిని అంచనా వేస్తూ ముంపు ప్రాంతాన్ని కాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు.

మొరుమూరులో 'వనమహోత్సవం'

వాజేడు: మండల పరిధిలోని మొరుమూరు గ్రామ పంచాయతీలో సోమవారం రహదారికి ఇరువైపులా వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా ఈ మొక్కలను నాటినట్లు టెక్నికల్ అసిస్టెంట్ కారం సర్వేశ్వరరావు తెలిపారు. వీటితో పాటు పాఠశాలలు, దేవాలయాలు, ఇతర ప్రభుత్వ కార్యాలయాల వద్ద మొక్కలు నాటారు. ఫీల్డ్ అసిస్టెంట్లు గొంది రాంబాబు, చిట్టెం గాంధీ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ఉపాధిహామీ కూలీలు

'అంగన్‌వాడీ'లతో చర్చలు జరపాలి

ములుగు రూరల్: అంగన్‌వాడీ ఉద్యోగులతో ప్రభుత్వం చర్చలు జరపాలని సీపీఎం నాయకుడు ఎండి గఫూర్ అన్నారు. జిల్లా కేంద్రంలో అంగన్‌వాడీలు చేపడుతున్న రిలే నిరాహార దీక్ష సోమవారం పదవ రోజుకు చేరుకోగా ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. 65 సంవత్సరాలు నిండిన అంగన్‌వాడీలను విధుల్లోకి వెళ్లకుండా మెమో 1334ను జారీ చేశారని అన్నారు. సీఐటీయూ నాయకుడు గుండబోయిన రవిగౌడ్, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు సమ్మక్క, భాగ్యలక్ష్మీ, ప్రేమకుమారి, వెంకటరమణ, విజయ, రజిత, సరిత, రేఖ, సొందరయ్య, సావిత్రి, సాంబలక్ష్మి పాల్గొన్నారు.



దీక్షలో మాట్లాడుతున్న గఫూర్

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

ములుగు రూరల్: అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ అన్నారు. సోమవారం ములుగు పోలీసులు బీజేవైఎం, బీజేపీ నాయకులను ముందస్తు అరెస్టు చేయడంతో ఆయన పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, డీఎస్సీ వాయిదా వేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో ధర్నాకు పిలువునివ్వగా బీజేవైఎం నాయకులను ఆదివారం అర్ధరాత్రి ముందస్తు అరెస్టు చేశారని అన్నారు. శివ, ప్రవీణ్, మహేష్, రాకేష్, నాగసాయి, రంజిత్ పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను బీసీ-ఏకు మార్చాలి

వెంకటాపురం(ఎం): ముదిరాజ్‌లను బీసీ-డీ నుంచి బీసీ-ఏకు మార్చాలని ముదిరాజ్ సంఘ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ సదానందానికి వారు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు సాదు రఘు, అలువాల అయిలయ్య, సాద శంకర్, రెడ్డి నర్సయ్య, పిట్టల వెంకటస్వామి, రెడ్డి గణపతి, అలువాల కోటయ్య, రాజ్‌కుమార్, సారంగపాణి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందిస్తున్న నాయకులు